మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 13 మే 2024 | పేజీలు 8

## వండర్ బుక్కు ఆఫ్ రికార్డ్ ను అందించిన - సినిమా హీరో సుమన్



**చిన్న చింతకుంట, మెజర్. న్యూస్ :** సినిమా హీరో సుమన్ చిన్న వడ్డేమాన్ గ్రామానికి చెందిన వడ్డేమాన్ రాజేంద్ర కు వండర్ బుక్కు ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ ను అందజేశారు.. పీవీఆర్ డబ్బింగ్ అకాడమీ వారు శనివారం ఉదయం నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించిన 24 గంటల నాన్ స్టాఫ్ గాత్ర కళాకారుల స్వరార్చన కార్యక్రమం లో వడ్డేమాన్ రాజేంద్ర కూడా పాల్గొని తన సొంత గ్రామం లో పుట్టి పెరిగిన నేపత్యం స్నేహితులు గ్రామస్తుల తో తనకున్న పరిచయాలను తెలంగాణ యాస లో రాసి చదివి వినిపించారు.. తాను రాసిన గ్రామీణ బాషా ను అక్కడికోచ్చిన వెయ్యిలా మంది మేచ్చుకొని సపట్లు సిటీలు కొడుతు రాజేంద్ర ను అభినందించారు.. ఇదే కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా వచ్చిన తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు మామిడి హరికృష్ణ, సినిమా డైరెక్టర్ తరుణ్ భాస్కర్ డబ్బింగ్ ఆర్టిస్ట్ ఆర్ సి యం రాజు పీవీఆర్ డబ్బింగ్ అకాడమీ చైర్మన్ వినోద్ లు సైతం సంతోషం వ్యక్తం చేస్తూ రాజేంద్ర ను అభినందించారు...సినిమా హీరో సుమన్ చేతుల మీద వండర్ బుక్కు ఆఫ్ రికార్డ్ గా సర్టిఫికెట్ ను అందుకునందుకు చిన్న వడ్డేమాన్ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ రాజేంద్ర కు శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

- పంపిణీ కేంద్రాల నుండి ఈ.వి.యం.లు - పోలింగ్ సామాగ్రి - పోలింగ్ కేంద్రాలకు తరలింపు
- పంపిణీ కేంద్రాల్లో ఈ.వి.యం.లు,పోలింగ్ సామగ్రి తరలింపు ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి.రవి నాయక్





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈ.వి.ఎం.లను భద్రంగా తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ సూచించారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కళాశాలలో మహబూబ్ నగర్ నియోజకవర్గం కు సంబంధించి, దేవరకద్ర కు సంబంధించి మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో,జడ్చర్ల లో బి.అర్.అర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జడ్చర్ల నియోజవర్గం కు సంబందించి ఈ .వి. ఎం.లు,పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన కేంద్రాల్లో పంపిణీ కి చేపట్టిన ఏర్పాట్లపై,పోలింగ్ సిబ్బంది హాజరు పై అధికారులను వివరాలకు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13న పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ తీసుకొని అప్రమత్తంగా వెళ్లాలని సూచించారు. అదేవిధంగా మెటీరియల్ అంతా ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని తెలిపారు. అన్ని సక్రమంగా చూసుకోవాలని, ఏది మర్చిపోవద్దని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతయు తంగా పనిచేయాలని చెప్పారు. ఎలాంటి తప్పుదాలకు ఆస్కారం ఇవ్వ వద్దని, సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ.వి.ఎం.లు తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఈవి ఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేవిధంగా జాగ్రత్తగా మహబూబ్ నగర్ లోని స్ట్రాంగ్ రూములకు తరలించాలని పేర్కొన్నారు. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. . జడ్చర్ల లోని బి.అర్.అర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జడ్చర్ల నియోజక వర్గం కు సంబందించి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తో పాటు మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు షెవాం గ్ గ్యాచో భూటియా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్లమెంటు నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా,ఎస్.పి.హర్ష వర్ధన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ పై పోలీసులకు ఫిర్యాదు

- కాంగ్రెస్ కు బిజెపి అభ్యర్థి అమ్ముడుపోయాడు అంటూ తప్పుడు ప్రచారం
- బిఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ అభిలాష రావు పై పోలీసులకు ఫిర్యాదు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో అభ్యర్థుల ప్రచారం అదుపుతప్పుతోంది. ప్రత్యర్థి పై బురద చల్లేందుకు కొంతకాలంగా జరుగుతున్న ప్రయత్నాలకు అడ్డుకట్ట పడకపోవడంతో అది మరింత ముదిరి పాకానపడింది. తాజాగా నాగర్కర్నూల్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి 250 కోట్లకు అమ్ముడుపోయారంటూ ఒక పత్రిక క్లిప్పింగ్ తో పాటు సమాచారం వాట్సాప్ గ్రూపులలో వైరల్ అయింది. పోలింగ్ మరికొద్ది గంటల్లో ప్రారంభం కానున్న తరుణంలో ఈ ప్రచారం వూపం అందుకోవడంతో బిజెపి అభ్యర్థి మేల్కొన్నాడు నాగర్ కర్నూల్ డి.ఎస్.పి శ్రీనివాస్కు ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఒక వ్యక్తి స్వేరోస్ పేరుతో ప్రజలను మోసం చేస్తూ పిల్లల్ని రాజకీయంలోకి దింపి వారి భవిష్యత్తును , వ్యవస్థలు నిర్వీర్యం చేసే వ్యక్తి ఈరోజు వాట్సాప్ గ్రూపులలో సోషల్ మీడియాలో తనపై అసత్య ప్రచారం చేస్తున్నాడని దాన్ని చూసి ప్రజలందరూ కూడా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉన్నందున నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్లో ఆదివారం సాయంత్రం ఫిర్యాదు చేసినట్లు భరత్ ప్రసాద్ వెల్లడించారు. మాజీ బి.ఎస్.పి చీఫ్ , ప్రస్తుత ఎంపీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ,సోషల్ మీడియా ఇన్చార్జ అభిలాష రావులపై ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఒక పేపర్ క్లిప్పింగ్లను పెట్టారని ఇలాంటి తప్పుడు వార్తలతో తప్పుడు విధానాల ద్వారా పత్రికలను కూడా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ అభ్యర్థి అవమానిస్తున్నాడని భరత్ ప్రసాద్ ఆరోపించారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఓటమిభయంతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తాను ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నానని కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవితో 250 కోట్లకు అమ్ముడుపోయానంటూ దుష్ప్రచారం చేస్తున్నారని తాను వరుసగా అమిత్ షా సభలో అంతకుముందు మోదీ సభలో నిన్న నాగర్ కర్నూల్ లో బిజెపి ర్యాలీలో కూడా పాల్గొన్నానని అలాంటిది తాను ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని అజ్ఞాతం లోకి వెళ్లినట్లు దుష్ప్రచారం చేస్తున్నాడని వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను ఎలక్షన్ కమిషన్కు భరత్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో సీరియల్ నటి పవిత్ర జయరాం మృతి



**భూత్పూర్, మేజర్ న్యూస్:** తెలుగు సీరియల్ నటి పవిత్రా జయరాం కన్నుమూశారు. మహబూబ్?నగర్ జిల్లా భూత్పూర్ పరిధిలోని అన్ని శేరిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె తుదిశ్వాస విడిచారు. మూడు రోజుల క్రితం సీరియల్ షూటింగ్ నిమిత్తం బెంగళూరు వెళ్లిన ఆమె, శనివారం రాత్రి ఇద్దరు కుటుంబ సభ్యులు, డ్రైవర్‌తో కలిసి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో పవిత్ర ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను తాకి.. ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న పవిత్ర తీవ్రంగా గాయపడగా, ఆమెను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు కుటుంబ సభ్యులు, డ్రైవర్ గాయపడ్డారు. ధారావాహికలు 'త్రినయని' , 'నిన్నే పెళ్లాడుతా' సీరియల్స్ ద్వారా ఆమె తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. పవిత్ర మృతిపై జీ తెలుగు విచారం వ్యక్తం చేసింది. "తిలోత్తమగా ఇంకెవరినీ ఊహించుకోలేం. పవిత్రా జయరాం మరణం జీ తెలుగు కుటుంబానికి తీరని లోటు" అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. కర్ణాటకలోని మండ్య ప్రాంతానికి చెందిన పవిత్ర జయరాం కన్నడ టీవీ ఇండస్ట్రీ ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. 'జోకలి' సీరియల్?తో ఆమె నటనా జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 'రోబో ఫ్యామిలీ', 'గాలిపటా', 'రాధారామన్', 'విద్యా వినాయక' సహా కన్నడలో పలు సీరియళ్లు చేశారు. తెలుగులో 'త్రినయని' ఆమెకు మంచి పేరు తీసుకొచ్చింది. ఇందులో తిలోత్తమగా ప్రతినాయక ఛాయలున్న పాత్రలో తనదైన నటన ప్రదర్శించారు. పవిత్ర మృతితో కన్నడ, తెలుగు టీవీ పరిశ్రమల్లో విషాదం నెలకొంది. ఆమె మృతిపై విచారం వ్యక్తం చేస్తూ తోటి నటీనటులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
13 మే 2024

## బీజేపీలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని 28 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్ ఆదివారం బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ బీజేపీ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంజుల గోపాల్ యాదవ్ మాట్లాడుతూ.... నీళ్లు ,నిధులు ,నియామకాలకై పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పరిపాలించిన కేసీఆర్ ఉద్యమ ఆశయాలకు వ్యతిరేకంగా అవినీతి కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పులపాలు చేశారని, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదని, తెలంగాణ ఖజానాను ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి మోస్తున్నాడని రాష్ట్ర పాలనను గాలికి వదిలేసి పార్లమెంట్ ఎన్నికల పేరిట ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీ అవినీతిని అడ్డుకోవాలంటే భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేసాధ్యమని, ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పాలనకు ఆకర్షితులై బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగిందన్నారు. నేడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ,జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యాగారి ప్రభాకర్ రెడ్డి, మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి, బాసెట్టి శ్రీను, చిత్తారి ప్రభాకర్ ,శ్రీనివాస్ గౌడ్ ,కదిరి మధు, వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం....
## పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని సిబిఎం కళాశాల ఆవరణలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు ఇతర సామాగ్రిని అందజేశారు, సోమవారం జరగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఏఆర్ఓ శ్రీను నాయక్ వెల్లడించారు, కల్వకుర్తి నియోజవర్గంలో మహిళా ఓటర్లు 1,20,970, పురుషులు 1,23,434, ఓటర్లు మొత్తం ఓటర్ల సంఖ్య 2,44,405, ఉన్నట్లు ఆయన తెలిపారు, కల్వకుర్తి అసెంబ్లీ పరిధిలోని 271 పోలింగ్ కేంద్రాలకు 1705 సిబ్బందిని కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని, ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపు ఖాయం
### - కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో అధిక మెజార్టీతో గెలిపించాలని , వనపర్తి జిల్లాల్లో ప్రస్తుతం బి ఆర్ఎస్ ఖాళీ అయిందని, తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగలేదని మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ మరోసారి జనాలను మోసం చేసేందుకు రెడీ అయ్యారని, కాంగ్రెస్‌తో బిసి కుల గణన చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసిందని, బడుగు బలహీన వర్గాలతోపాటు పేద, మధ్య తరగతివర్గాలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల్లో భాగంగా అన్ని వర్గాల ప్రజలతో పాటు మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ వంటి స్కీమ్స్ ను అమలు చేస్తుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు రవిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**- నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాలు**

**- పోలింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**




వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు జిల్లావ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ఎన్నికల నిర్వహణకు బయలుదేరిన పోలింగ్ సిబ్బంది, భద్రతా దళాల వాహనాలకు ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి జెండా ఊపి శుభాకాంక్షలు తెలుపుతూ సాగనంపారు. ఉదయం నుండి చిట్యాల మార్కెట్ గోదాములో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల అధికారి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ..... వనపర్తి నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాల్లో నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 307 పోలింగ్ స్టేషన్ లకు 32 రూట్ లు, 16





కౌంటర్ లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని మెటీరియల్, ఈవియం లు తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్ ల వారీగా పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిరహించాలని ఆదేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయాన్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో చలువ నీడ తో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికే ధైర్యంగా ఓటు వేయాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి
### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశామని, 13వ తేదీన ప్రజలందరూ తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఈ నెల 13వ తేదీన నిర్వహించిన పోలింగ్ కోసం పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ సమయం సాయంత్రం 6 గంటల వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని , ఓటింగ్ శాత%శీ% పెరగడానికి సహకరించాలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారి ఈరోజు గద్వాల అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు. 79- గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలకు గాను పి.ఓ లు 303 , ఎ.పి .ఓ లు 303, ఓ.పి.ఓ లు 606 మొత్తం 1212 మంది ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా 244 మందిని కేటాయించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 44 మంది మైక్రో అబ్సేర్వేర్లను నియమించడం జరిగిందని, గద్వాల్ లో 34 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్ కు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించడం జరిగిందని అన్నారు. వారికి ప్రత్యేక వాహనాలను , పోలింగ్ సిబ్బందిని తరలించుటకు 34 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 80- అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 291 పోలింగ్ కేంద్రాలకు గాను పి.ఓ లు 291 , ఎ.పి .ఓ ల 291, ఓ.పి.ఓ లు 582 , రిజర్వు 236 మందిని కేటాయించడం జరిగిందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 54 మంది మైక్రో అబ్సేర్వేర్లను నియమించడం జరిగిందని అన్నారు. గద్వాల్ లో 31 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్ కు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించడం జరిగిందని అన్నారు. వారికి ప్రత్యేక వాహనాలను, పోలింగ్ సిబ్బందిని తరలించుటకు 31 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది ఈరోజు సాయంత్రం ఆరు గంటల వరకు వారి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. కూలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద భోజన సదుపాయాలతో పాటు, త్రాగునీరు, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా పోలింగ్ సిబ్బందికి అవసరమైన టెంట్లు, కూలర్లతో పాటు మెడికల్ కిట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తదితర వసతులు కల్పించడం జరిగిందన్నారు. ప్రశాంత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. ఓటు వేయడం అందరి బాధ్యత అని, జిల్లాలోని ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినుయోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.





## ఘనంగా ఎంపిటిసి శివ జన్మదిన వేడుకలు
### - శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే. జడ్పీ చైర్మన్



**చిన్న చింతకుంట :** మేజర్ న్యూస్ దమగ్నాపూర్ వడ్డేమాన్ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు వట్టెం శివకుమార్ జన్మదిన వేడుకలు మండలంలోని లాల్ కోట. నెల్లికొండి. వడ్డేమాన్. ఉంద్యాల. మండల కేంద్రమైన చిన్నచింతకుంటలో ఘనంగా జరిగింది చిన్నచింతకుంట జెడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి నివాస గృహంలో ఎంపిటిసి శివకుమార్ కు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి తినిపించ డం జరిగింది ఎంపీటీసీ.కి శాలువాతో వారు ఘనంగా సన్మానించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటు ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకల్లో. వజీర్ బాబు. గంజి బాలరాజ్. అమ్రేష్. కొండారెడ్డి. నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కు సర్వం సిద్ధం
## లిమండలంలో 30,651 ఓటర్లు
## లిపోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికల నే ప ధ: ్యం లో మండలంలోని ఆయా గ్రామాలలో పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ ముకుంద రెడ్డి తెలిపారు.మండలంలో 30,651 ఓటర్లు ఉన్నారని వీరిలో స్త్రీలు 15961, 14960 పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.మండలంలో 168 నుంచి 208 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పోలింగ్ జరగనున్నదని అధికారులు తెలిపారు.ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్దకు ఈవీఎంలతో పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. వంద మంది పోలీసులతో బందోబస్తు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వంద మంది పోలీసులతో బందోబస్తు చేపడుతున్నామని స్థానిక ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు.చిన్నచింతకుంట, ముచ్చింతల గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించడం జరిగిందని ఈ గ్రామాల్లో సాయిధబలగాలతో బందోబస్తు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఎన్నికల అధికారులు హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రం వద్ద అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించినా లేదా ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే రూట్ మొబైల్ ఇంచార్జి అధికారికి, స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలి - జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్



**గద్వాల/ మేజర్ న్యూస్:** ఆదివారం నాడు జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని బిరెల్లి రోడ్డులోని ప్రియ దర్శిని మహిళ డిగ్రీ కళాశాల నందు గల ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు మరియు ఆలంపూర్ %శ% రోడ్డు నందు గల ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ డిస్ట్రిబుషన్ ప్రక్రియను పరిశీలించి ఎన్నికల విధులు నిమిత్తం వచ్చిన రూట్ మొబైల్ ఆఫీసర్స్ , పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులకు ఎన్నికల సందర్భంగా పాటించాల్సిన నియమాల పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరు క్యూలో వెళ్ళేటట్లు చూసుకోవాలని , ఎవరికి కేటాయించిన విధులను వారు బాధ్యతగా నిర్వర్తించి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కృషి చేయాలనీ తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలియజేశారు.పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు మండే వస్తువులు (అగ్గి పెట్టె,లైటర్...) లాంటి నిషేధించిన వస్తువులను ఎవరు కూడా పోలింగ్ బూత్ లోనికి తీసుకొని రాకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ సాయంత్రము 06:00 గంటల వరకు ఉంటుందని ఆ తరువాత ఎవరు వచ్చిన లోపలికి పంపకూడదు అని, ఒక వేళ అప్పటికే క్యు లో ఉంటె వారికి పోలింగ్ అధికారి టోకెన్స్ ఇవ్వడం జరుగుతుందని వారిని మాత్రమే ఒక్కరికీ ఓటింగ్ కు పంపాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించినా లేదా ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే రూట్ మొబైల్ ఇంచార్జి అధికారికి, స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అందుకు సంబంధిత అధికారుల అందరి ఫోన్ నంబర్లను ఫీడ్ చేసుకోవాలని సూచించారు. ఒక్కొక అసెంబ్లి నియోజక వర్గం నకు పోలీస్ నోడల్ అధికారులు ఉంటారని అవసరమైతే సమస్యను బట్టి వారికి కూడ సమచారం అందించాలని ఆదేశించారు. శాంతియుత మరియు స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని అదేవిధంగా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.గుణ శేఖర్, డి . ఎస్పీ లు సత్య నారాయణ , శ్రీధర్, సత్యన్న, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, డిప్యూటీ కమా%శీ%డెంట్స్, సిఐలు, ఎస్సైలు, ఆర్.ఐలు, ఆర్ఎస్ఐలు, ఐటీబీపీ , టి ఎస్ ఎస్ పి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

- అచ్చంపేటలో ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో పరిశీలన
- ఉదయం 5 గంటలకే మాక్ పోలింగ్ 7 గంటలకు వాస్తవ పోలింగ్
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదివారం పరిశీలించారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించారు ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపడుతున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశార తాగునీటి వసతి, వైద్య శిబిరం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. పిఓలు ఏపీవోలు ఓపిఓలతో కూడిన బృందాలని హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది సరిచూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తన దృష్టికి తేవాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ ను నిర్వహించాలనీ చెప్పారు. ఉదయం 05.00 గంటలకే మాక్ పోలింగ్ చేపట్టాలన్నారు. ఉదయం 07.00 గంటలకు వాస్తవ పోలింగ్ ప్రారంభించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని నివేదించాలనీ అన్నారు. ఈవిఎంలకు ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా, ఏమైనా సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు నివేదించాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం నిబంధనల మేరకు సీల్ వేసి రిసెప్షన్ కేంద్రాలలో అప్పగించాలనీ చెప్పారు. సజావుగా ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని ఎన్నికల సామాగ్రి పంపిణీ కి పగడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగిందని తెలిపారు ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



# నేటి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

- ఎన్నికల సామాగ్రి తో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి భద్రతా దళాలతో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన ఎన్నికల సిబ్బంది





**నారాయణ పేట మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నేడు నారాయణపేట జిల్లాలో జరిగే పోలింగ్ ప్రక్రియకు కట్టుదిట్టంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లాలోని నారాయణపేట నియోజకవర్గంలో 270, మక్తల్ నియోజకవర్గంలో 284 పోలింగ్ కేంద్రాల్లో నేటి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నారాయణపేట నియోజకవర్గం లోని 270 పోలింగ్ స్టేషన్ లకు 31 రూట్ లు 31 కౌంటర్ లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని మెటీరియల్, ఈవిఎం లను తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్ ల వారీగా పంపించడం జరిగిందన్నారు. అలాగే మక్తల్ జూనియర్ కళాశాల మైదానంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మక్తల్ లో మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గానికి సంబంధించిన 284 పోలింగ్ కేంద్రాలకు 35 రూట్ లు, 35 కౌంటర్లను ఏర్పాటు చేసి అన్ని మెటీరియల్, ఈవిఎం లను తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్ ల వారీగా పంపించడం జరిగిందని తెలిపారు. నారాయణపేట, మక్తల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించామని, త్రాగునీరు, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు, ఇతర వస్తువులు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఎన్నికల సామగ్రి పంపిణీ అనంతరం కలెక్టర్ ఎన్నికల నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ ఎన్నికల సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ రేపటి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉదయాన్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ను ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో చలువ నీడ తో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.జిల్లా లో అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేశామని, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా నియోజకవర్గం వారీగా పోలింగ్ సరళిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.నేటి ఎన్నికల పోలింగ్ లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా, ధైర్యంగా ఓటు వేయాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ గరీమా నరుల, ఆర్డీవో మధుమోహన్, తహసిల్దార్లు రాణా ప్రతాప్, సువర్ణ రాజు, కలెక్టరేట్ ఏవో నర్సింగ్ రావు, కలెక్టరేట్ సిబ్బంది, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, సిటీ టైమ్స్ :** మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామంలో అనారోగ్యంతో శనివారం ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఒక్కొక్కరికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని పంపించారు. బోగం కృష్ణయ్య భార్య బోగం శాంతమ్మ, తోకలి కురుమయ్య భార్య తోకలి అలివేల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు గట్టు యాదవ్, పెద్దుప్పరి బీచుపల్లి, తోకలి రాంచంద్రయ్య, పుట్టలయ్య, పర్వతాలు, ముష్టి రాములు, వెంకటరాములు, ఉప్పరి చంద్రయ్య, బాలకిష్టి, తదితరులు మృతుల కుటుంబాలకు నగదు అందజేశారు. అలాగే రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జి.చిన్నారెడ్డి తనయుడు జిల్లెల ఆదిత్య రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి లు మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున పంపగా గ్రామ నాయకులు అందజేశారు.

## శ్రీ మదన గోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**స్వామి వారి కళ్యాణోత్సవం మంగళవారం 21.05.2024 రోజు రాత్రి 7-00 గంటలకు**





**మేజర్ న్యూస్, పెంటవెల్లి :** నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో కొలువైన చారిత్రక ప్రాచుర్యం కలిగిన శ్రీ మదన గోపాల స్వామి జాతర ఈనెల 19 న ప్రారంభం కానుంది ఆరు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం కోసం ఆలయం ముస్తాబవుతుంది శ్రీ మదఖి లాండ కోటి బ్రహ్మాండ నాయకులు జగద్రక్షుకుడు భక్త పారజాతుండై జటప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మదన గోపాల స్వామి బ్రహ్మోత్వవముల మహోత్సవం స్వస్తి శ్రీ కోధి నామ సంవత్సరం వైశాఖ శు. ఏకాదశి 19.05.2024 మొదలు పాడ్యమి 24.05.2024 వరకు పాంచరాత్ర ఆగమము ప్రకారము జరుపుటకు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శ్రీ శ్రీ రాజా ఎస్.వి.కె.కె.బి ఆదిత్య లక్ష్మారావు , అర్చకులు ఎన్ ఆదిత్య చార్యులు నిర్ణయించారు.

## ఘనంగా మదర్స్ డే నర్సింగ్ డే వేడుకలు





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుమ్యూనిటీ హాల్ లో మదర్స్ డే నర్సింగ్ డే ను అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో సి.భక్తరాజు, బాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అప్పంపల్లి. సింగిల్ విండో చైర్మన్ అధ్యక్షులు సి.సురేందర్ రెడ్డి సతీమణి శ్రీలత ,జిల్లా బీజేపీ నాయకులు నంబి రాజు సతీమణి తులసి దేవి జిల్లా బీజేపీ నాయకురాలు నంబి జ్యోతి పాల్గొని రోగులకు పండ్లు, బ్రెడ్స్ పెద,వృద్దులకు చీరలు పంపిణీ చేశారు. ఆసుపత్రి స్టాఫ్ నర్స్ అనిత ,గ్రామ నాయకురాలు లలిత రెడ్డి తో కలిసి కేకు కట్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సి. బాలు చేస్తున్న సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎస్.శేఖర్,పొర్ల వెంకటేష్, దాసరి నరసింహ, ఎం.కే విజయ్, ఎం.సుదర్శన్,జి.నెహేమియ, తేజ,రాహుల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం



**లింగాల, మేజర్ న్యూస్ :** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. నేడు జరుగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,లింగాల తాసిల్దార్ ఉమ తెలిపారు. పోలీసులు బందోబస్తు నడుమ ఆదివారం సాయంత్రం మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్నికల సిబ్బంది ఈవీఎం తదితర ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాలతోపోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలో 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా నల్లమల అటవీ ప్రాంతంలో చెంచు ఓటర్ల సౌలభ్యం కోసం అదనంగా 7 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 30,904 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళలు అధికంగా 15,623 మంది ఉన్నారు. పురుషులు 15,280 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా లింగాలలో ఆరు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయగా 6216 మంది ఓటర్లు, అత్యల్పంగా ఆగర్లపెంట 14మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు అధికంగా లింగాల లో 3,210 మంది, పురుషులు అత్యధికంగా లింగాలలో 3006 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. రాంపూర్, లింగాల, కోమటికుంట, పద్మన్న పల్లి, రాయవరం, ధారారం, చెన్నంపల్లి,అవుసలికుంట, అప్పాపూర్ పెంట గ్రామాలలో పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉండి అభ్యర్థుల భవితవ్యం తెల్చడంలో కీలకంగా మారారు. దత్తారం గ్రామంలో మహిళలు 262 ఓటర్లు,పురుషులు 261 ఉండగా కేవలం ఒక ఓటు తో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా కొత్తకుంటపల్లి గ్రామంలో మహిళలు 553,పురుషులు 551 ఉండగా రెండు ఓట్లతో స్వల్పంగా మహిళలు అధికంగా ఉన్నారు.నల్లమల అడవి ప్రాంతంలోని చెంచుపెంటలో ఓటర్ల రవాణా దూరం తగ్గించాలని ఉద్దేశంతో చెంచు పెంటలలో అనువైన మౌలిక వసతులను కల్పించి ఏడు పోలింగ్ కేంద్రాలను నూతనంగా ఏర్పాటు చేసి సిబ్బందిని పోలింగ్ కంద్రాలకు పంపించారు. మండలంలో నాలుగు సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు లింగాల,ధారారం, కోమటికుంట,అవుసలికుంట గుర్తించిన అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు చర్యలను చేపట్టారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఉమ వెల్లడించారు. వికలాంగులు, వృద్ధుల ఓటింగ్ శాతం పెంచేందుకు పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు, వీల్ చైర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలను అమలుపరచుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్టు ఆమె తెలిపారు.

## ఈనెల 14 నుండి 16 వరకు శ్రీ శేషదాసుల ఆరాధనోత్సవాలు



**గద్వాల/ మేజర్ న్యూస్ :** కర్ణాటక వాగ్గేయకారులు పురందర దాసులవారి శిష్య పరంపరలో అపరోక్షజ్ఞానులైన హరిదాసులుగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మొదలకల్లు శేషదాసులవారి 139 వ ఆరాధన ఉత్సవాలు ఈనెల 14 నుండి 16 వరకు జరుగుతాయని శ్రీ శేషదాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు ధీరేంద్ర దాస్ తెలిపారు. శేషదాసులవారు సకల మధ్వులకూ చిరపరిచితులు. వీరు అనేక ఉగాభోగములు, సుళాదులు మరియు కీర్తనలను రచించినారు. శ్రీ శేషదాసులవారు గద్వాల తాలూక ధరూరు గ్రామం కరణం వంశంలో జన్మించినారు. వీరు ఇంద్రాంశ సంభూతులనుట జగద్విదితం. ఇంతేకాక వారు తమ కీర్తనలలో పూర్వజన్మంలో అర్జునులైన విషయం ఉల్లేఖించినారు. వీరు తమ పూర్వ జన్మంలో శ్రీ జయతీర్థులుగా అవతరించి శ్రీ మధ్వాచార్యులను సేవించినారు. మొదలకల్లు క్షేత్రము గద్వాల్నుండి 16 కి.మీ. దూరంలో ఉండి, “ఆది శిలా క్షేత్రము” (గిరిశాచలము) గా పూర్వం పురాణ ప్రసిద్ధిగాంచినది. శ్రీ శేషదాసులవారు చింతరేవుల గ్రామంలో వ్యాసరాయలచే ప్రతిష్ఠితమైన శ్రీ ఆంజనేయ స్వామిని సేవించి, శ్రీ విజయదాసులవారి పూర్ణానుగ్రహముతో “శ్రీ గురువిజయ విఠ్ఠల” అను అంకితనామము పొందిరి. శ్రీ పార్థివ నామ సంవత్సరము 1885 యుగాది నాడు ధరూరు నందు తమ స్వగృహములో శ్రీ పార్థసారథిని ప్రతిష్ఠించి మనుమడైన శ్రీ విజయరాయుల ఉపనయనమును అత్యంత వైభవముగా జరిపించి, అదే సంవత్సరము వైశాఖ శుద్ధ అష్టమి రోజున మొదలకల్లులో వైకుంఠయాత్ర చేసిరి. అదే స్థలంలో ఇప్పుడు ఒక కట్టను నిర్మించినారు. వారి చేతులపైన నడచిన సత్రము ఇప్పటికీ “దాసుల సత్రము”గా ప్రసిద్ధిగాంచింది. ఇది స్వయంభూ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా ఉన్నందున, స్వాములవారి సేవకై దాసులవారు ఇచ్చటయె నివసించిరి. మంత్రాలయ ప్రభువు ఆజ్ఞతో శ్రీ టంకసాలి శ్రీనివాసాచార్యులవారు (శ్రీ రఘుదాంత తీర్థులు తమ పూర్వాశ్రమములో) శ్రీ శేషదాసుల అష్టకము రచించగా దీని పారాయణము చేసి భక్తులు నేటికీ తమ ఇష్టార్థములు పొందుచున్నారు.మొదలకల్లు శ్రీ శేషదాసుల 139వ ఆరాధన మహోత్సవమును ఇదే శాలివాహన శకం 1946 శ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ సప్తమి, అష్టమి మరియు నవమి తిథులయందు తేది 14, 15, 16 మే 2024 రోజులలో శ్రీ దాసుల వంశీకులు, భక్త బృందము వైభవముగా ఆచరించుటకు నిర్ణయించడమైనది. అందువలన సకల భక్తబృందము ఈ ఉత్సవమునకు విచ్చేసి తను, మన, ధనముతో శ్రీ శేషదాసుల సేవచేసి వారి ద్వారా శ్రీ హరివాయు గురువుల అనుగ్రహమునకు పాత్రులగుటకు కోరడమైనది. ఉత్సవ వివరాలు మే 14 ఉదయం 8 గంటలకు పంచామృత అభిషేకం 9 గంటలకు శ్రీ ధన్వంతరి హెూమం 11 గంటలకు పండితులచే ప్రవచనాలు 12:30 కు తీర్థ ప్రసాదం సాయంత్రం 6 గంటలకు పండితులచే ప్రవచనాలు దాసవాణి ఉంటాయి. 15న ఉదయం 8 గంటలకు పంచామృత అభిషేకం 8 గంటలకు పవమాన హెూమం 9:30 కు రథోత్సవం భజన 11 గంటలకు పండితులచే ప్రవచనాలు ఒంటిగంటకు తీర్థ ప్రసాదం సాయంత్రం 6 గంటలకు పండితుల ప్రవచనాలు దాసవాణి 16న ఉదయం పంచామృత అభిషేకం 9 గంటలకు శ్రీ సత్యనారాయణ పూజ తొమ్మిదిన్నరకు భజన మండలి చే భజన కార్యక్రమం 10:30 పండితుల ప్రవచనాలు 12:30 తీర్థ ప్రసాద వితరణ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

**- నేడే పోలింగ్ డే, - ఓటు వేయడం మన బాధ్యత. - ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** ఈరోజుజరగనున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలు మరియు నగరాలలో 100% ఓటింగ్ జరగడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈరోజున పార్లమెంట్ జరిగే ఎన్నికలకు ఓటర్లు నిర్భయంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్నీ ఏర్పాట్లు చేసిందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. పార్లమెంట్ సాధారణ ఎన్నికలు 2024, ఎన్నికల నియమావళి అమలులో బాగంగా జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు వేయాలని, దేశ పౌరులుగా ఏన్నికల్లో ఓటు హక్కుని వినియోగించుకోవడం మన బాధ్యత అని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,పిలుపునిచ్చారు. ప్రజలకు తమ ఓటు హక్కు వినియోగంపై సూచనలు సలహాలు ఇస్తూ నిర్భయంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఓటింగ్ జరిగే రోజు సెలవు దినం కాదని మనందరి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఒక అపూర్వమైన రోజు అని ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతాయుతంగా ఓటు వేసి తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని తద్వారా ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. .18 సంవత్సరాలు దాటిన వారందరూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటుకు సంబంధించిన వివరాలను తెలుసుకోడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓటరు ఇన్ ఫర్మేషన్ స్లిప్ ఓటరుకు అవగాహన కల్పించడానికి మాత్రమే పనిచేస్తుందని, ఎపిక్ కార్డు కాకుండా 12రకాల ఓరిజినల్ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఓటరు పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యత పై విస్తృతంగా అవగాహన కల్పించామని, ఓటరు కార్డు స్లిప్పులు లేకపోయినా ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని తీసుకుని వెళ్లి ఓటు వేయాలని కోరారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ లోని వనపర్తి,అల్లంపూర్ ,జోగులాంబ గద్వాల,కొల్లాపూర్ ,నాగర్ కర్నూల్ ,అచ్చంపేట్,కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పౌరుడు ఓటు వేయడం మరువొద్దని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నిరంతరం పనిచేసే హెల్ప్ లైన్ 1950 నెంబరు ద్వారా నీ, www.voters.eci.gov.in, www.ceotelengana.nic.in వెబ్ సైట్ల ద్వారా ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఐఓఎస్ వినియోగదారులు యాప్ స్టోర్ నుంచి ఓటరు హెల్ప్ లైన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని తమ పోలింగ్ కేంద్రం, బూత్ నెంబర్ తదితర వివరాలు తెలుసుకోవచ్చునని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,తెలిపినారు.

## ఉమామహేశ్వరంలో నిర్వహించే నిత్య అన్నదానానికి దాతల విరాళం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని ఆదివారం ఉప్పునుంతల మండలం మర్రిపల్లి వాస్తవ్యులు సత్తు దిలీప్ రావ్ వారి ధర్మపత్ని మేఘన. కూతురు ఇషా కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిని అభివృద్ధి చూసి వారు హర్షం వ్యక్తం చేస్తూ ఆలయ ప్రాంగణంలో నిర్వహించే నిత్య అన్నదాన సత్రాన్ని సందర్శించి తమ వంతు సహాయంగా నిత్య అన్నదానానికి 25000/- వేలరూపాయలు విరాళం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కందూరి సుధాకరకి అందజేశారు. విరాళం అందించిన దాతలకు శాలువా కప్పి సన్మానించి, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఆలయ ఈవో,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో కూల్ డ్రింక్ షాప్ దగ్ధం



**లింగాల ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లింగాల గ్రామ సచివాలయం వద్ద మార్కెట్లో గల కూల్ డ్రింక్ షాప్ విద్యుత్ ఘాతం దద్దమైన సంఘటన ఆదివారం జరిగింది. కూల్ డ్రింక్ షాప్ యజమాని జబ్బార్ తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే శనివారం కూల్ డ్రింక్ షాప్ లో రాత్రి 9 గంటల వరకు అమ్మకాలు నిర్వహించి షాప్ కు తాళం వేసి వచ్చామన్నారు. ఆదివారం ఉదయం షాపులో నుంచి మంటలు, పొగలు వస్తుండడాన్ని గుర్తించిన వారు తమకు సమాచారం అందించడంతో వెల్లి చూడగా షాప్ లో గల పెద్ద కూలర్, కూలింగ్ సంబంధించిన ఇతర యంత్రాలు, పరికరాలు, ఫర్నిచర్ కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైనట్లు వెల్లడించారు. షాపు పాక్షికంగా దెబ్బతినగా సుమారు ఒక లక్ష రూపాయలు ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. షాపులో విద్యుత్ వినియోగం లో అన్ని జాగ్రత్తలు పాటించిన షార్ట్ సర్క్యూట్ ఏర్పడడం తమను కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## క్లాస్మేట్ క్లబ్ డివిజన్ అధ్యక్షునిగా రాజేందర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి డివిజన్ క్లాస్మేట్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రాజేందర్ నియామకమయ్యారు. ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో రాజేందర్ ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు, అనంతరం ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని, సేవలను నిరంతరం కొనసాగించాలని కోరారు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాస రాఘవేందర్ సూచనల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసి నూతన అధ్యక్షుని ఎంపిక చేసినట్లు రమేష్ చెప్పారు, ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు లక్ష్మీ నరసింహారావు, శోభన్ బాబు, చిగుల్లపల్లి శ్రీధర్, రాఘవేందర్, అశోక్, సతీష్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నియమవాళీనీ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...

- ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక బందోబస్తు...
- ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికలను సద్వినియోగం చేసుకోండి...
- ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ చేపడుదాం...
- మండల ప్రజలకు పిలుపునిచ్చిన బాలానగర్ ఎస్సై తిరుపాజి...
- సమస్యాత్మక ప్రాంతంగా ఉదిత్యాల గ్రామం...
- ఇప్పటికే 60 మంది అనుమానితులు ఐదు మంది రౌడీషీటర్లను బైండోవర్ చేయడం జరిగిందని స్పష్టం
- 37 లక్షల డబ్బులు... మూడు ప్రైవేటు వేపన్లు స్వాధీనం...
- మండలంలో 144 సెక్షన్ అమలు...
- ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి...
- మీడియాతో బాలానగర్ మండల ఎస్సై తిరుపాజి...




**బాలానగర్ మేజర్ న్యూస్ :** ఎన్నికల నియమవాళినీ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐదేళ్లకోసారి వచ్చే సాధారణ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా చూడాలని బాలనగర్ మండల ప్రజలకు ఎస్ఐ తిరుపాజీ సూచించారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ముగ్గురు నలుగురుకు మించి ఎక్కడ గుమ్మీ గుడకుండా ఉండాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 60 మంది అనుమానితులు ఐదు మంది రౌడీషీటర్లను బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని ఉడిత్యాల గ్రామాన్ని సమస్యత్మక గ్రామంగా, పెద్దరేవల్లి, హేమాజీపుర్, మోతీఘనాపూర్ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు మూడు ప్రవేట్ వెపన్స్ కూడా డిపాజిట్ చేయించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 17, వేల 417 వందల లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో సుమారు మొత్తం 37 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఎన్నికల నియమావాళిని ఉల్లంఘించిన సందర్భంగా డీజే కేసు ఒకటి నమోదు చేశామని తెలిపారు. ఐదేళ్లకొకసారి ఎన్నికలు వస్తుంటాయని, గ్రామాలలో కుల మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసిమెలిసి జీవిస్తాం కాబట్టి దయచేసి సమన్వయం పాటించి తమతమ అభిప్రాయల మేరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సహకరిస్తారని ఆశిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎలక్షన్ సమయంలో ఎలాంటి అల్లర్లు గొడవలు చేరాదని ఒకవేళ అలాంటి సంఘటనలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని దాని వల్ల జీవితాంతం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని కాబట్టి ప్రజలు మీ అమూల్యమైన ఓటు హక్కును వినీయోగించుకోనీ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఎస్ఐ తిరుపాజీ విజ్ఞప్తి చేశారు.

# పెన్షనర్స్ కు నాలుగు డీఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

### - విశ్రాంత పీఈటి బి.గోపాలం





**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారము నిర్వహించాల్సిన సమావేశాన్ని ఈనెల 12న ఆదివారము మక్తల్ మండల కేంద్రంలోని అక్షర ఉన్నత పాఠశాలలో అధ్యక్షుడు బి. గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో నలభై మంది సభ్యులు పాల్గొని ,పెన్షనర్స్ కు గల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని అధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. మక్తల్ పెన్షనర్స్ సంఘంలో నాలుగు వందల యాభై మంది సభ్యులు ఉన్నారని, ప్రతినెల సమావేశాన్ని ఇబ్బందికరంగా వేరువేరు పాఠశాలలో నిర్వహించుకుంటున్నామని, ప్రభుత్వము తక్షణమే పెన్షనర్స్ సంఘానికి 300 గజాల స్థలాన్ని కేటాయించాలని, ఆ స్థలంలో భవన నిర్మాణం ఏర్పాటు చేసుకుంటామని, తెలంగాణ రాష్ట్ర మై హోమ్ అధినేత జూపల్లి రామేశ్వరరావు నా క్లాస్మేట్ అని, ఆయన సహకారంతో, సభ్యుల సహకారంతో మక్తల్ లో పెన్షనర్స్ సంఘ భవన నిర్మాణం కొరకు కృషి చేస్తానని బి. గోపాలం తెలిపారు, పెన్షనర్స్ కు రావలసిన నాలుగు డి ఏ లను, నూతన పిఆర్సిని వెంటనే ప్రకటించి నగదు రూపంలో చెల్లించాలని, నగదు రహిత వైద్య సేవలను ఉచితంగ ప్రభుత్వము అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెన్షనర్స్ విద్యావతి, దేవేంద్రప్ప సభ్యుల పుట్టినరోజు సందర్భంగా వారిని అధ్యక్షుడు బి.గోపాలం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్, గౌరవ అధ్యక్షుడు బి.సంజన,కోశాధికారి సిద్ధి లింగయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సూర్యప్రకాష్ ,సుజాత, విద్యావతి, మల్లికార్జున్, తులసప్ప ,నరసమ్మ ,దేవేంద్రప్ప ,గోవింద్ ,రాములు, జగదీష్, రామచందర్, దేవన్న, ఖాదర్ బాషా, తిప్పారెడ్డి, నారాయణరెడ్డి, సత్యనారాయణ నలభై మంది సభ్యులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

### - ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి...
### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మేజర్ న్యూస్ :** నేడు జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఈవిఏం బాక్సులు, పోలింగ్ సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో సాయుధ పోలీస్ బలగాలతో ఎస్కార్ట్ తో వెళ్లడం జరుగుతుందని పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1300 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు స్వేచ్ఛగా, ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ముఖ్యంగా సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో మూడు నియోజకవర్గాలను 62 రూట్లుగా విభజించి 553 పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 6 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద సంసిద్ధంగా ఉంటారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడ సమస్యలు ఉన్న వెంటనే పోలీస్ వారు అక్కడికి చేరుకొని సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యే వరకు సోషల్ మీడియా పై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా కంప్లైంట్ చేయాలనుకుంటే సి-విజిల్ యాప్ నుండి కంప్లైంట్ చేయాలని ఎస్పీ గారు తెలిపారు.జిల్లా పరిధిలో ప్రజలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

# సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

### - లోక్ సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గ్రామాల్లో 144 సెక్షన్ అమలు



లింగాల,మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల సందర్భంగా మండలంలో నాలుగు సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్సై జగన్మోహన్ ఆదివారం తెలిపారు. లింగాల,ధారారం,కోమటికుంట, అవుసలికుంట సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు తెలిపారు.ఈ గ్రామలలో పోలింగ్ ముగిసే వరకు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా మండలంలోని అన్నీ గ్రామాలలో 144 సిఆర్పిసి సెక్షన్ విధించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజు ఎవరు కూడా పోలింగ్ పోలింగ్ కేంద్రాలు చుట్టూ గుమి కూడి ఉండవద్దని పోలింగ్ స్టేషన్లో దగ్గర్లో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవరు లోపలికి రావద్దని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే అట్టి సమాచారాన్ని సి విజిల్ యాప్ లో గాని డయల్ 100 కు కానీ పోలీస్ స్టేషన్ లో గాని సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం అమలులో ఉందని గుర్తు చేశారు.144 సెక్షన్ అమలులో ఉన్నందున గ్రామాల్లో గుంపులు గుంపులుగా తిరగవద్దని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ శాంతిభద్రతలను విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

సూర్య

సోమవారం
13 మే 2024

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం





ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 12 ) పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు ఆమనగల్లు మండలంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్ లకు సంభందించిన మెటిరియల్ ను ఆదివారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయం లో పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఆమనగల్లు సిఐ ప్రమోద్ కుమార్, ఎస్సై బలరాం లు తెలిపారు.

## ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 12) ప్రతి ఒక్కరూ నిర్భయంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి కోరారు. ఆదివారం రాత్ర ఆయన ఆమనగల్లు లో పోలింగ్ కేంద్రాన్నిఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పోలింగ్ అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు 9,000 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు, 90 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక భద్రత ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి కేంద్రాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో బందోబస్తు పర్యవేక్షిస్తున్నామని, కేంద్రాలను తనఖీ చేసేందుకు మొబైల్ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలలో శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, అదనపు డీసీపీలు రామ్ కుమార్, శ్రీనివాస్, షాద్నగర్ ఏసిపి రంగస్వామి, సిఐ లు ప్రమోద్ కుమార్, శివప్రసాద్, ఎస్సై బలరాం పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 12): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ ఉండడంతో ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. కందుకూరు మండలంలోని 61 పోలింగ్ కేంద్రాలు 25330 మంది పురుష ఓటర్లు,25107 మహిళా ఓటర్లు ఉన్నారని,అన్ని కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, ఈవీఎంలు తరలించామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఓట్ల లెక్కింపు చేవెళ్ల మండలం బండారు శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉంటుందన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సరళి జరగనున్నట్లు ఆయన వివరించారు. పోలింగ్ కేంద్రాలలో 144 సెక్షన్ ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఓటు వేయడం మనందరి బాధ్యత బోయిని జ్యోతిరవీందర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 12) : ఓటు హక్కును వినియోగిం చు కోవ డం మనందరి బాధ్య తని పెద్ద గోల్కోండ మాజీ ఎం పీటీసీ బోయిని జ్యోతి రవీందర్ ముదిరాజ్ అన్నారు. భరతదేశంలో రాజ్యాంగం మనకు కల్పిన గొప్ప ఆయుధమే ఓటు హక్కు దేశాన్ని స్వయంగా శాసించే హక్కును రాజ్యాంగ నిర్మాతలైన అంబేత్కర్ రాజేంద్రప్రసాద్ లాంటి మేధావులు తమ పాలకులను తమ ప్రతినిధులుగా చట్టసబలోకి పంపించే గొప్ప నిర్ణయాదికారాన్ని మనకు కల్పించారు. అలాంటి ఓటును ప్రతీఒక్కరు తప్పకుండా విధిగా ఉపయోగించుకుని మీకు నచ్చిన ఒక మంచి నాయకున్ని ఎనుకునే అవకాశాన్ని ప్రతీఒక్కరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అనారు. శంషాబాద్-పెద్దగోల్కోండ ప్రజలందరు మేధావులు విధ్యావంతులు రాజకీయ నాయకులు ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు వున్న విలువను ప్రజలకు వివరించి చైతన్య పర్చాలని తెలిపిరు. ప్రభూత్వ ఫలాలు సక్రమంగా రావాలన్న ప్రభూత్వాన్ని మనం ప్రశ్నించాలన్న మనం తప్పకుండ మన ఓటు హక్కును భాధ్యతగా వినియోగించుకోవాలి పెదందగోల్కోండ ప్రజలు వందకు వంద శాతం ఓటును వినియోగించుకుని పార్లమెంటులో మీ నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.



## భారత రాజ్యాంగం ప్రజలకు అందించిన ఆయుధం ఓటు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 12) : భారతదేశ ప్రజలకు రాజ్యాంగం అందించిన గొప్ప ఆయుధం ఓటు హక్కని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అన్నారు. భారత ప్రజలు తమను తాము పరిపాలించుకునే విధానంలో ఓటు హక్కు ప్రధాన పాత్రను నిర్వర్తిస్తుంది దేశానికి ఓటే కీలక పాత్ర పోశిస్తుంది ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తమ నిర్ణయాన్ని ఓటు ద్వార తెలిపి తమ ప్రతినిధిని చట్టసభలోకి పంపిస్తారు. ఇలాంటి గొప్ప ఆయుధాన్ని ప్రజలు ప్రతీఒక్కరు సద్వినియోగ పర్చుకుని భారత పార్లమెంటుకు మంచి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రజలందరు మీమీ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుని మంచి నాయకత్వాన్ని ఎక్కువాలని పిలుపునిచ్చారు. శంషాబాద్-రాజేంద్రనగర్ ప్రజలు ఓటు శాతాన్ని భారీగా పెంచుకన్ని మీమీ అభిమాన నాయకత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని రాచమల్ల సురేష్ పిలుపునిచ్చారు.

## స్వార్ధచింతన లేని సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి : మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి



మాడ్గుల , మేజర్‌న్యూస్ ( మే 12): స్వార్ధ చింతన లేని సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి అన్నారు. కులసంఘాల నేతగా, ప్రజాప్రతినిధిగా నిస్వార్ధ సేవలందించి అనతికాలంలోనే ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన మిద్దె రాములు అభినంధనీయులని ఆయన కొనియాడారు. మాడ్గుల గ్రామపంచాయతి తాజా మాజీ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు అన్నెపాక (మిద్దె) రాములు జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులు, మిత్రులతో కలిసి మిద్దె రాములును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన కేక్ కట్‌చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌నేత సూధిని కొండల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టుదల, స్వశక్తితో అంచెలంచెలుగా ఎదుగుతున్న మిద్దె రాములు బావి రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుకు సాగాలని కొండల్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, మసున విష్ణునేత, బొజ్జ సాయిరెడ్డి, ఈరమల్ల తిరుపతయ్య, జడల యాదయ్య, నూనె పర్వతాలు, సిద్ధమోని యాదయ్య, కంచర్ల వెంకటగిరి, పులికంటి దశరథ, బావండ్లపల్లి నర్సింహ్మా, కోనాపురం రాజు, పులికంటి శేఖర్, రేపని పరమేష్, కుమార్, పల్లె ఇదమయ్య, పులికంటి మెసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు మన రాతను మార్చేస్తుంది

**- ఏ స్వార్థం లేని నిస్వార్థమైన రాజకీయ నాయకునికి నా ఓటు : బొక్క పావని రెడ్డి, గిర్మాపూర్**

**- యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్ : ఎన్. వర్షిత్ రెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్, మేడ్చల్ - ఓటు ఒక వజ్రాయుధం : జగ్గన్నగారి యజ్ఞిక, మేడ్చల్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 12) :మనం వేసే ఓటు మన రాతను మార్చేస్తుంది. ఓటు మన భావితరాల వారికి ఉజ్వల భవిష్యత్నిస్తుంది.నవ సమాజాన్ని నిర్మించేందుకు దోహదపడుతుంది. ఇలా మనం ఐదేళ్లకోసారి వేసే ఓటు ఎన్నో ప్రకంపనలకు శ్రీకారం చుడుతుంది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు అనే ప్రజాయుధాన్ని సంధించాలని మండలంలోని వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు యువ ఓటర్లు కోరుతున్నారు. సోమవారం జరిగే పోలింగ్లో నిస్వార్థ రాజకీయాలకు నాంది పలకడానికి ఓటు అనే ఆయుధాన్ని సంధించాలని తెలిపారు. అది కేవలం యువత వల్లనే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హాలీడేగా భావించకుండా ఓటేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచి ప్రతి ఒక్కరితో ఓటు వేయించాలంటున్నారు. ఓటు హక్కు వినియోగంపై ఓ పక్క ప్రభుత్వ యంత్రాంగం, మరో పక్క అధికారులు అవగాహన కల్పిస్తున్నా గతంలో జరిగిన పోలింగ్ శాతం పరిశీలిస్తే ఓటర్లు రాక పోలింగ్ శాతం తగ్గిపోతోందని, ఈసారి ఓటును సద్వినియోగం చేసుకోవాలంటున్నారు. సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ మండలంలోని వివిధ రంగాల్లో రాణిస్తున్న నూతన ఓటర్లు పలువురిని సూర్య దినపత్రిక పలకరించగా తమ అభిప్రాయాలు వెల్లడించారు.

**ఏ స్వార్థం లేని నిస్వార్థమైన రాజకీయ నాయకునికి నా ఓటు : బొక్క పావని రెడ్డి, గిర్మాపూర్**



తొలిసారి ఓటు వేయబోతున్న గిర్మాపూర్ గ్రామానికి చెందిన బొక్క పావని రెడ్డి మాట్లాడుతూ నేను తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నదుకు చాలా సంతోషంగా ఉంది. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూశాను. మంచి సమాజానికి ఉపయోగపడే నాయకునికే నీ ఓటును వినియోగించు అని చాలా మంది చెబుతున్నారు. అందుకే నా మొట్టమొదటి ఓటును ఏ స్వార్థం లేని నిస్వార్థమైన రాజకీయ నాయకునికే నా ఓటు ఉపయోగించుకుంటాను.

## యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్

**ఎన్. వర్షిత్ రెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్, మేడ్చల్**



రాజ్యాంగం కల్పించిన అవకాశం ఓటు హక్కు అని మేడ్చల్ కు చెందిన ఎన్.వర్షిత్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించింది మన రాజ్యాంగం. మెరుగైన సమాజం కోసం నా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాసేవకు అంకితమయ్యే నాయకునికే నా ఓటు వేస్తాను. మనం వేసే ఓటు మన తలరాతను మార్చేస్తుంది. ఓటు మన భావితరాల వారికి ఉజ్వల భవిష్యత్నిస్తుంది. యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్.

## ఓటు ఒక వజ్రాయుధం

**జగ్గన్నగారి యజ్ఞిక, మేడ్చల్**



ప్రస్తుత ఎన్నికల సమయంలో నూతన ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడికి, ప్రతి పౌరురాలికి ఓటు హక్కు ఎంతో కీలకం. ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఒక్క ఓటుకు మాత్రమే ఉంది. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృఎద్ధి చెంది మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు. అందుకు పని చేసే సరైన నాయకునికి ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి, గెలుపును పటిష్టం చేసుకుంటున్న నాయకులకు కాకుండా అభివృఎద్ధికి పట్టంకటే నాయకునికి నా మొదటి ఓటు వేస్తాను.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగేలా సర్వం సిద్ధం

**భారీ బందోబస్తు ఏర్పాటు : సీపీ తరుణ్ జోషి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మే,12):నేడు జరుగనున్న మల్కాజిగిరి లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను మరియు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ మేడ్చల్ అసెంబ్లీ పరిధి, భోగారం లోని హోలిమేరీ కళాశాలల లోని ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు సబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ మరియు భద్రత ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూము నుండి కౌంటింగ్ కేంద్రానికి చేరుకునే మార్గంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, అక్కడ ఏర్పాటు చేయాల్సిన గార్డు వ్యవస్థ గురించి సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ ఏజెంట్లు మరియు కౌంటింగ్ అధికారులు కలవకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మెటల్ బారికేడ్ వ్యవస్థ యొక్క ప్రయోజనాలు వివరించి, వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక సూచనలు ఇచ్చారు. అవసరాన్ని బట్టి పలు వరుసలలో కౌంటింగ్ టేబుల్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కమిషనర్ వెంట మల్కాజి గిరి డీసీపీ పద్మ ఐపీఎస్, ఏసీపీ మహేష్,సిఐ వెంకటయ్య మరియు ఇతర అధికారులు ఉన్నారు.




ఆదివారం మేడ్చల్ అసెంబ్లీ లోని హోలీ మేరీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో పోలైన పోస్టల్ బ్యాలెట్ సీల్డ్ బాక్సులను పోలీస్ బందోబస్తు నడుమ హోలీ మేరీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లో వివిధ పార్టీల నాయకుల ఏజెంట్ ల సమక్షంలో సీల్ చేసి భద్రపరచడం జరిగిందని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కలెక్టర్గౌతమ్ తెలిపారు.మేడ్చల్ జిల్లాప్రతినిధి,మేజర్ న్యూస్(మే,12):

# ఓటేద్దాం రండి

**- ఆలోచనతో ఓటేద్దాం - ఓటు వినియోగమే చైతన్యం**

**- పిల్లల భవిష్యత్తుకు మార్గం వేద్దాం**

**- ఓటు ప్రజాస్వామ్యానికి పునాదిరాయి**

**ఓటు... ప్రజాస్వామ్యానికి పునాదిరాయి. రెండక్షరాల ఓటు అనే దేశ పౌరుల చేతిలో ఉన్న వజ్రాయుధం. మన భవిష్యత్తును మనమే శాసించే ఆయుధం ఓటు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా.. దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాల్సిన ఆయుధం ఓటు. ఎన్నికలు ఏవైనా అవి... స్థానిక ఎన్నికలయినా.. సార్వత్రిక ఎన్నికలయినా.. ఐదేళ్లకోసారి మనం వేసే ఓటు మన తలరాతను... భవిష్యత్తును నిర్ణయిస్తుంది.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 12) :

ఓటు.. ప్రజాస్వామ్యానికి పునాదిరాయి. రెండక్షరాల ఓటు అనే దేశ పౌరుల చేతిలో ఉన్న వజ్రాయుధం. మన భవిష్యత్తును మనమే శాసించే ఆయుధం ఓటు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా... దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాల్సిన ఆయుధం ఓటు. ఎన్నికలు ఏవైనా అవి... స్థానిక ఎన్నికలయినా.. సార్వత్రిక ఎన్నికలయినా.. ఐదేళ్లకోసారి మన వేసే ఓటు మన తలరాతను... భవిష్యత్తును నిర్ణయిస్తుంది. సర్పంచు మొదలు.. ఎమ్మెల్యే దాకా ఎన్నుకునే విజ్ఞత ఓటరుదే. తెలంగాణలో కీలకమైన పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న వేళ.. అభ్యర్థులను, వారి గుణగణాలను పార్టీలను వాటి తత్వాలను ఆలోచించి ఓటు వేయాల్సిన సమయమిది.




**★గుడ్ ఓట్... గుడ్ లక్ ! :★**

ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రను

మార్చేస్తుంది. అలా జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రజాస్వామ్యానికి పునాదిరాయిగా ఉన్న ఓటనే ఆయుధం రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా కల్పించబడింది. ఈ ఓటు వినియోగంలోనే పౌరులు ఆలోచనతో... ఓటు వేసి తమకు మేలు చేసే నాయకులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. మారిన పరిస్థితులు గతం వేరు.. ప్రస్తుతం వేరు.. భవిష్యత్ మరోలా ఉండొచ్చు. దేశంలో, రాష్ట్రంలో ఓటింగ్ విధానం మొదలైన నాటి నుంచి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. సేమ్ టు సేమ్ పార్టీల్లోనూ వింత, విపరీత ధోరణులు మొదలయ్యాయి. అలాగే నాయకుల్లోనూ చిత్ర, విచిత్ర ఆలోచనలు కలుగుతున్నాయి. నాటి పార్టీల్లో నిబద్ధత, నాటి నాయకులు వాళ్ల ఆలోచనలు నేడు కరవయ్యాయి. లేడికి లేచిందే పరుగన్నట్టు.. ఇప్పుడు రాజకీయాల్లో తిరిగేవారికి కండువా కప్పుకోగానే పదవులపై ఆశపెరుగుతోంది. గుర్తింపుపై ఆశ ఏర్పడుతుంది. సంపాదనపై మక్కువ ఎక్కువవుతోంది.

**★పౌరుల ఆలోచన మారాలి :★**

ఇప్పటి ఓటర్ల ఆలోచనలూ స్వర్గధామాలను చూస్తున్నాయి. ఓటేస్తే తమకేంటి అన్న ఆలోచనలు ఓటర్లను నిద్రపోనివ్వడం లేదు. మీకు తగ్గట్టే మేమంటూ కొందరు నాయకులు కూడా ఇలాగే వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలంటే.. పవిత్రమైన తంతని.. తమ భవిష్యత్తుని.. తమ పిల్లలకు భవిత అని ఆలోచనలు కూడా చేయడం లేదు. గతానికి ఇప్పటికీ చూస్తే అక్షరాస్యత పెరిగింది. అక్షరాస్యత పెరిగిందంటే ఆలోచనలు చేయాలి. సరైన వ్యక్తులను ఎన్నుకుని చదువుకు సార్థకత చేకూర్చాలి. ఇందుకు యువతే నడుంబిగించాలి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో సరైన వ్యక్తులెవరో ఉన్నతంగా ఆలోచించి నిర్ణయించుకోవాలి. అవసరం మేరకు కుటుంబ సభ్యులను, ఇరుగుపొరుగును చైతన్య పరచాలి.

# విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## అడ్మిషన్ పొందాలని ప్రకాష్ జవాన్ వినూత్న ప్రచారం




**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రానికి చెందిన ఆర్మీ ప్రకాష్ సొంత గ్రామం లోని డిగ్రీ కళాశాలకు విద్యార్థులు అడ్మిషన్ పొందాలని మండలంలో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు వేసి ప్రచారం చేస్తున్నారు. మండలంలోని ఇంటర్మీడియట్ కంప్లీట్ అయిన పేద విద్యార్థులు తప్పకుండా కళాశాలని వినియోగించుకోవాలని కోరారు. ఆర్మీ ప్రకాష్ ఈ విధంగా ప్రచారం చేయడంతో విద్యా అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డే గోపాల్, మంగమ్మ దంపతుల కుమార్తె అనురాధ అనారోగ్య కారణంగా ఆరోగ్యం క్షీణించి, మరణించడం జరిగింది . ఈ సందర్భంగా మంగమ్మకు ఒక కూతురు, నిరుపేదలైన కారణంగా కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేష్, జి కే ఆర్ ఫౌండేషన్ కోన రాజశేఖర్ దృష్టికి తీసుకురాగా వారు తక్షణమే స్పందించి, వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించి తక్షణమే మట్టి ఖర్చుల నిమిత్తము దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ , కావలి ఆంజనేయులు , శేఖర్ ,గద్మలి రాజేందర్, చందు గౌడ్, గోవు కథలయ్య, తాడికొండ ఆంజనేయులు ,తాటికొండ లాలు ,వడ్డే వెంకటయ్య , ఇరగోటి రాజు, హరిజన్ జెట్టి, వడ్డే మోహన్, కటిక అబ్దుల్, జి శ్రీను,పాశం శ్రీను, మహమ్మద్ చిన్న కాజా మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మక్తల్ మేజర్ న్యూస్: మక్తల్ మండల పరిధిలోని హైదరాబాద్ రాయచూర్ 167వ జాతీయ రహదారిపై చందాపూర్ గ్రామ శివారులో రాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని 60 సంవత్సరాల వయసు గల మగ వ్యక్తి మృతి చెందాడు ఆ మృతదేహంపై వాహనాలు వెళ్ళగా నుజ్జ నుజ్జా అయినది. మృతదేహాన్ని పరిశీలించగా నీలిరంగు చొక్కా నలుపు రంగు ప్యాంటు ధరించి కుడి చేతి చూపుడు వేలికి ఉంగరం ధరించి ఉన్నాడని మృతదేహాన్ని పోస్టుమాష్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆ వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే మక్తల్ పోలీస్ 8712670411 కు సమాచారం ఇవ్వాలని ఎస్సై వై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# ఎన్నికల కోడ్ సమయంలో నగదు,డబ్బు పెద్ద మొత్తంలో సీజ్ చేయడం జరిగింది

### -జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా లో 2024 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మార్చ్ 16 నుండి ఎలక్షన్ కోడ్ ఆమాల్లోకి రావడం జరిగింది. ఎలక్షన్ కోడ్ అమల్లో వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు పేట జిల్లా మొత్తంగా పోలీసు తనిఖీల్లో దొరికిన మొత్తం సొత్తు విలువ దాదాపు 1కోటి 86లక్షల 77వెయ్యాల 8వందల 36రూపాయలు సీజ్ చేసి వాటిని గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగిష్ గౌతమ్ మాట్లాడుతూ 2024 పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నేటికీ దొరికిన సొత్తు విలువ పోలీసు ల నిఘా జిల్లా సరిహద్దుల ఉన్న చెక్ పోస్ట్ లో వద్ద పోలీసులు కట్టుదిట్టం పకడ్బందీగా పనిచేయడం జరిగిందని జిల్లాలో ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ లు, సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు ఇవి కాకుండా ఎక్కడికక్కడ పట్టణాలు, గ్రామాల్లో పోలీసులు ర్యాండమ్ గా ముమ్మర తనిఖీలు చేయడమైనది. తనిఖీల్లో సరియైన ఆధారాలు లేనటువంటి అక్రమ డబ్బులు 1,49,96,300 రూపాయలు, 539.930 గ్రాముల బంగారం విలువ వచ్చేసి 17,00,000 రూ,, 427 గ్రాముల వెండి వీటి విలువ వచ్చేసి 31, 000రూ,, 4051 చీరలు వీటి విలువ వచ్చేసి 2,32,500 రూపాయలు, 3302.565 లీటర్ల మద్యం వాటి విలువ 17,18,036 రూపాయలు ఉంటుందని విలువైన నగదు, మద్యం, బంగారం, ఆభరణాలు, ఇతర వస్తువులను పోలీసులు, ఎన్నికల టాస్క్ ఫోర్స్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నామని నగదు, బంగారంతోపాటు. అక్రమంగా నిల్వ చేసిన బియ్యం, పోలీసులు సీజ్ చేశారని. ఈసారి పెద్ద ఎత్తున మాదక ద్రవ్యాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మద్యంతోపాటు గంజాయి కూడా పోలీసు తనిఖీల్లో బయటపడిందని అలాగే జిల్లాలో వివిధ కేసుల్లో నేరాలు శిక్షలు అనుభవిస్తు నిందితులుగా ఉన్నటువంటి జిల్లాలో మొత్తం 785 మందిని బైండోవర్ చేసినట్టు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**నారాయణ పేట మేజర్ న్యూస్ :** మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిసూక్ష్మ పరిశీలకుల, ఫైనల్ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచోభూటియా,రిటర్నింగ్ అధికారి జి. రవినాయక్, నారాయణ పేట జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష ల ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లో నిర్వహించారు. రెండు నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలకు గాను రిజర్వు తో కలుపుకొని 171 మంది సూక్ష్మ పరిశీలకులను అసెంబ్లీ నియోజక వర్గాలకు కేటాయించారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 270, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 284 పోలింగ్ కేంద్రాలకు మొత్తం 2624 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. నారాయణపేట నియోజకవర్గానికి 320 మంది ప్రిసైడింగ్ అధికారులు, మరో 320 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 640 ఓపీవోలను తీసుకున్నారు. మక్తల్ నియోజకవర్గానికి 336 మంది ప్రిసైడింగ్ అధికారులు, 336 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 672 మంది ఓపీవోలను తీసుకున్నారు. నారాయణపేట నియోజకవర్గంలో మొత్తం 2,36,182 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 119682 ఓటర్లు, పురుషులు 116497 మంది ఉండగా, ముగ్గురు ఇతర ఓటర్లు ఉన్నారు. అలాగే మక్తల్ నియోజకవర్గంలో 244173 మంది ఓటర్లు ఉండగా వారిలో 119809 మంది పురుషులు,124363 మంది మహిళలు, ఇతర ఓటరు ఒక్కరు ఉన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది తో పాటు కేంద్ర సాయుధ బలగాలను మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సి.సి.కెమెరాలు, వెబ్ కెమెరాలు, అవసరమైన చోట వీడియో తీయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా నారాయణపేట నియోజకవర్గంలో మొత్తం 270 పోలింగ్ స్టేషన్లకు 31 రూట్లను, మక్తల్ నియోజకవర్గంలోని 284 పోలింగ్ స్టేషన్లకు 35 రూట్లను సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు. హెూం ఓటింగ్ కోసం నారాయణపేటలో 33 మంది దరఖాస్తు చేసుకో 32 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నా. అలాగే మక్తల్ లో 8 మంది దరఖాస్తు చేసుకోగా 8 మంది తమ ఓటు హక్కును తమ ఇంటి వద్దనే ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవలు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ద్వారా నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని ఫెసిలిటేశన్ సెంటర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి నారాయణపేట నియోజకవర్గంలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు, మక్తల్ లో 4 మోడల్ పోలింగ్ కేంద్రాలు, అలాగే నారాయణపేటలో 5 మక్తల్ లోనూ మరో 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలలో ఒక్కో యువ ఓటర్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు రెండు నియోజకవర్గాలలో ఒక్కో దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడించారు.

## పోలీసు భద్రత మధ్య ఈవిఎం ల తరలింపు

### - నేటి ఎన్నికలకు పకడ్బందీ చర్యలు - జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం ఈవీఎంలను పంపిణీ కేంద్రం నుండి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు భారీ పోలీస్ భద్రత మధ్య తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అపూర్వరావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పోలీస్ అధికారులు సిబ్బంది అందరికీ భద్రత పరంగా పలు సూచనలు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక్కో పోలీస్ అధికారిని నియమిస్తూ పంపిణీ కేంద్రం నుండి ఈవీఎంలకు రక్షణగా స్ట్రైకింగ్ ఫోర్స్ ను పంపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికలను నిష్పక్షపాతంగా శాంతియుతంగా జరిగేలా భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక పోలీసు అధికారి ఉంటారని ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించి, పెద్ద సంఖ్యలో రూట్ మొబైల్ పార్టీలను నియమించడం జరిగిందని, సెక్టార్ ఇన్చార్జిలనే కాకుండా ఒక్కో ప్రాంతానికి డీఎస్పీ స్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో భారీ మొత్తంలో కేంద్ర ఆర్మ్డ్ బలగాలు స్పెషల్ పార్టీ పోలీసుల ద్వారా భారీ భద్రత విధించామని, ఎన్నికలకు ఆటంకం కలగకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామని, ఎవరికి భయపడకుండా ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి,
గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి,
రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757